TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 162 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.06.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ప్రభుత్వాస్పత్రుల్లో అదనపు వెంటిలేటర్లు, ఎంఆర్ఐ యంత్రాలు


హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో అదనంగా 490 వెంటిలేటర్లు, తొమ్మిది ఎంఆర్ఐ యంత్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలియజేశారు. రోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్నీ చర్యలు చేపడుతున్నామని వివరించారు. శాసనసభ సమావేశాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. సోమవారం శాసనసభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ మేరకు ప్రభుత్వ దవాఖానల్లో వెంటిలేటర్లపై కూనంనేని సాంబశివరావు, డాక్టర్ మురళీనాయక్, లక్ష్మరెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, పాల్వాయి హరీశ్, మీర్ జుల్ఫీకర్ అలీ తదితరులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి దామోదర రాజనర్సింహ సమాధానమిచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వాస్పత్రుల్లో సుమారు 1790 వెంటిలేటర్ బెడ్లు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో వైద్య సేవలు మెరుగుపడ్డాయని వివరించారు.

దీంతో ప్రభుత్వ హాస్పిటళ్లకు చికిత్స కోసం వచ్చే పేషెంట్ల సంఖ్య పెరిగిందనీ, తదనుగుణంగా ఐసీయూ బెడ్లు, వెంటిలేటర్ బెడ్ల అవసరం మరింత అధికమైందన్నారు. అవసరాలకు అనుగుణంగా మరో 490 వెంటిలేటర్లను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. గాంధీ, ఉస్మానియా, ఎంజీఎం వంటి ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, జిల్లా హాస్పిటళ్లలో వీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. నిమ్స్‌కు సామర్థ్యానికి మించి రోగులు వస్తున్నారని తెలిపారు. చివరి నిమిషంలో ప్రయివేటు, కార్పొరేట్ హాస్పిటళ్ల నుంచి వెంటిలేటర్ మీద నిమ్స్‌కు వచ్చే రోగుల సంఖ్య ఎక్కువైందని వివరించారు. రోగుల అవసరాల మేరకు నిమ్స్‌లో అదనంగా మరో 125 వెంటిలేటర్లు ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. నిమ్స్‌లో కొత్తగా సుమారు 850 పోస్టులను భర్తీ చేయబోతున్నామన్నారు. గాంధీ, ఉస్మానియా, ఆదిలాబాద్ రిమ్స్, ఎంజీఎంలో మాత్రమే ఎంఆర్ఐ యంత్రాలు ఉన్నాయనీ, మరో 9 ప్రభుత్వ దవాఖానాల్లో వీటిని అందుబాటులోకి తీసుకొస్తున్నామని వివరించారు.

గతేడాది కొత్తగా 213 అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకొచ్చామనీ, దీంతో అత్యవసర స్పందన 18 నిమిషాల నుంచి 13 నిమిషాలకు తగ్గిందని గుర్తు చేశారు. ఈ ఏడాది మరో 79 కొత్త అంబులెన్స్‌లను ఏర్పాటు చేస్తున్నామనీ, ఇవి అందుబాటులోకి వచ్చాక ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైమ్ 10 నిమిషాలకు తగ్గుతుందని వివరించారు. ఈ రెండేండ్లలో కొత్తగా 16 డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేశామనీ, ఇప్పుడు డయాలసిస్ సెంటర్లలో వందకుపైగా డయాలసిస్ మిషన్లను అదనంగా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలోని ఏ పాయింట్ నుంచైనా 20 నిమిషాల ప్రయాణంలోనే డయాలసిస్ సెంటర్ ఉండేలా, ప్రతి 25 కిలోమీటర్లకు ఒక డయాలసిస్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. డయాలసిస్ రోగులకు ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వానిదని అభిప్రాయపడ్డారు. క్యూర్ ఏరియాలో బస్తీ దవాఖాన్లను బలోపేతం చేస్తున్నామనీ, వీటికి మందులు, ఇతరాల సరఫరా ఇంతకుముందు పీహెచ్‌సీల నుంచి జరిగేదనీ, ఇకపై సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ నుంచి నేరుగా అందిస్తామని తెలియజేశారు. దీంతో కృత్రిమ కొరతను నివారించవచ్చని అన్నారు.

ఎస్‌హెచ్‌జీ సభ్యురాలిగా ప్రతి మహిళ : మంత్రి సీతక్క వ్యాఖ్య

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారతకు, సంక్షమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని స్పష్టం చేశారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48గంటల్లోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇందిరా



మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామన్నారు. ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీ సభ్యురాలుగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వెల్లడించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి పండు ముదుసలి వరకు ప్రతి ఒక్కరిని మహిళా సంఘం సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. కిశోర బాలికలు, వద్ధులు, వికలాంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

సంఘాలకు రూ. 12 నుంచి 15 కోట్ల వరకు అప్పులు ఇస్తున్నట్టు చెప్పారు. ప్రయివేటు వడ్డీల బారిన పడేకంటే సంఘాల్లో చేరితే తక్కువ వడ్డీకే అప్పులు తీసుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ చీరలను సంక్రాంతిలోపు సరఫరా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లోని బుక్‌కీపర్లకు సైతం రుణాలు ఇస్తామన్నారు. సంఘాల్లో అవినీతిని అరికడతామనీ, ప్రతి విషయంలోనూ పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. పేదరిక నిర్మూలనకు అవసరమైన అన్నీ చర్యలు తీసుకోనున్నట్టు వివరించారు. కేరళ మాదిరిగా రాష్ట్రంలో సర్వే నిర్వహిస్తామని ప్రకటించారు. అత్యంత పేద కుటుంబాలను గుర్తించి కేరళ తరహాలో వారికి అవసరమైన అన్నీ వసతులు కల్పించడం ద్వారా పేదరికం నుంచి బయట పడేస్తామన్నారు. సీఎం ఆలోచనలను అమలు చేస్తామన్నారు. మహిళలకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామనీ, ఇంటి పునాది వేయలేని పరిసితుల్లో లబ్దిదారులుంటే వారికి రూ. లక్ష రుణం అందజేస్తామని తెలిపారు.

గట్టిగా నిలదీస్తామంటూౌజారుకున్నారు..!! : బీఆర్ఎస్ సభ్యులపై మంత్రి శ్రీధర్‌బాబు ఫైర్

సభలో ప్రభుత్వాన్ని నిలదీస్తామంటూ బీరాలు పలికిన బీఆర్ఎస్ సభ్యులు, ఇప్పుడు సభ నుంచే జారుకున్నారని శాసనసభలో మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. బీఏసీలో అనేక ప్రశ్నలు లేవనెత్తి, ఇప్పుడు అసలు కనిపించడమే లేదన్నారు. ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదన్నారు. నిజాలను ప్రజల ముందుంచేందుకే ప్రభుత్వం సభలో కృష్ణా జలాలపై ప్రజెంటేషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలనీ, కానీ బయట చెప్పడం ఎంతవరకు సమంజసమని అన్నారు. 'స్పీకర్'ను అగౌరవ పరిచేలా వ్యవహరించిన బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని సభాపతికి విజ్ఞప్తి చేశారు. ప్రశ్నోత్తరాల్లో ఆర్ఠ్ పురం రోడ్డు ప్రాజెక్టుతో నష్టపోయిన కుటుంబాలకు పునరావాసం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల లక్ష్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పారు.

## అధికార పార్టీ సభ్యుల సమస్యలు ఏకరువు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అధికార పార్టీకి చెందిన సభ్యులు సమస్యలను ఏకరువు పెట్టారు. నియోజకవర్గాల్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. బీఆర్ఎస్ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించడంతో అధికార కాంగ్రెస్ సభ్యుల్లో ఎక్కువ మందికి ఈ అవకాశం లభించింది. బీజేపీ, ఎంఐఎం సభ్యులు పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. సోమవారం అసెంబ్లీలో జీరో అవర్‌లో పలువురు సభ్యులు మాట్లాడారు. ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ మైనార్టీ సంక్షమ శాఖకు నిధులు కేటాయిస్తున్నా ఖర్చు చేయడం లేదని చెప్పారు. ఇంకా రెండు నెలల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తుందనీ, వెంటనే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సభ్యులు గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్నును తొలగించాలని కోరారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డును జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రావడం లేదన్నారు. జీహెచ్‌ఎంసీలో విలీనం చేస్తే కార్పొరేషన్ నిధులు, ఎమ్మెల్యే నిధులతో సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేయొచ్చని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదించాలని కోరారు. కాంగ్రెస్ సభ్యులు అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బస్‌డిపోను మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ సభ్యులు నాయిని రాజేందర్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయాన్ని నిర్మించాలని చెప్పారు. కాంగ్రెస్ సభ్యుడు రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం ప్రభుత్వ ఆస్పత్రిలో మౌలిక వసతులను మెరుగుపర్చాలనీ, మందులుండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కడియం శ్రీహరిమాట్లాడుతూవరంగల్‌లో క్రికెట్ స్టేడియం,స్పోర్ట్స్ స్కూల్‌ను నిర్మించాలని చెప్పారు.కాంగ్రెస్ సభ్యుడు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండిలో మినీట్యాంక్‌బండ్‌ను ఏర్పాటుచేయాలనిసూచించారు. బీజేపీ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఆసరా పెన్షన్లు, బీడీ కార్మికుల పెన్షన్లను ఎప్పుడు పెంచుతారని ప్రశ్నించారు.

## తెలంగాణ వచ్చిన కొత్తగా రాష్ట్రంగా మిగిలిన రాష్ట్రం ఉండేది పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయిన సమయంలో తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్‌తో ఏర్పడింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలంగా ఉండేది. అయితే, ప్రస్తుతం పరిస్థితి అత్యంత దురదృష్టకరంగా మారింది. గత 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగించింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అయినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమై, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు కూడా సక్రమంగా చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా సుమారు 40,000 మంది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు తమకు రావలసిన పెన్షన్, గ్రాట్యుటీ తదితర రిటైర్మెంట్ లాభాలు ఇంకా పెండింగ్‌లో ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీవితాంతం ప్రభుత్వ సేవలు అందించిన రిటైర్డ్ ఉద్యోగులకు వారి హక్కైన లాభాలు చెల్లించకపోవడం అన్యాయం. ఈ ఆలస్యం వల్ల వారు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న జీతాలు మరియు రిటైర్మెంట్ లాభాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమస్యను 15 రోజుల్లో పరిష్కరించకపోతే, బీజేపీ పార్టీ తరఫున ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల తరఫున తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేస్తున్నాం.

## వచ్చే ఎన్నికల్లో పోటీ రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి 'తెలంగాణ జాగృతి' రాజకీయ పార్టీగా మారి పోటీ చేస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ప్రజల తరపున నిలబడి పోరాటం చేయటం ద్వారా బలీయమైన శక్తిగా ఎదుగుతామని ధీమా వ్యక్తం చేశారు. వామపక్షాలు, మావోయిస్టుల సానుభూతి పరులు, మనుగడ కొనసాగించలేకపోతున్న మావోయిస్టులు, ప్రజాస్వామ్య పద్ధతుల్లో పనిచేసే వారు తనకు మద్దతివ్వాలని ఆమె అభ్యర్థించారు. సోమవారం శాసనమండలికి హాజరైన కవితౌ ఎమ్మెల్సీ పదవికి తాను చేసిన రాజీనామాను ఆమోదించాలని చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తన రాజీనామాకు దారి తీసిన కారణాలను వివరిస్తూ ఆమె తొలుత మండలిలోనూ, అనంతరం గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ప్రసంగించారు. ఒక వ్యక్తిగా మండలి నుంచి బయటకు వెళ్తున్న తాను శక్తిగా మళ్లీ తిరిగొస్తానని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తి, నైతికత ఏమాత్రం లేని బీఆర్ఎస్‌ను వీడుతున్నందుకు తనకు సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఒక పార్టీకి ఉండాల్సిన లక్షణాలు బీఆర్ఎస్‌కు లేవని విమర్శించారు.

ఆ పార్టీ నియమ, నిబంధనలు వ్యంగ్యంగా ఉంటాయని ఎద్దేవా చేశారు. అక్కడ రాత్రికి రాత్రే క్రమశిక్షణా సంఘం పుట్టుకొస్తుందనీ, షోకాజ్ నోటీసులివ్వకుండానే సస్పెండ్ చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పోరాటం ఆస్తుల కోసం కాదని, ఆత్మగౌరవం కోసమని స్పష్టం చేశారు. 'నాకు దైవభీతి ఎక్కువ, ఇష్ట దైవం లక్ష్మ నర్సింహస్వామితోపాటు నా కుమారులపై ప్రమాణం చేసి చెబుతున్నా నాకు వారితో (కేసీఆర్ కుటుంబంతో) ఆస్తుల పంచాయతీ లేదు. ప్రశ్నిస్తున్నాననే కారణంతో నాపై కక్ష కడితే ఆత్మగౌరవం కోసం పోరాటం మొదలుపెట్టా' అంటూ కవిత భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. బీఆర్ఎస్‌పైనా, ఆ పార్టీ నేతల వ్యవహారశైలిపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్సీ పదవికి నాలుగు నెలల క్రితం తాను రాజీనామా చేసినా ఆమోదించలేదని గుర్తుచేశారు. ఆవేశంతో కాకుండా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మండలి చైర్మెన్ సూచించారనీ, అన్ని విధాలుగా ఆలోచించాకే రాజీనామా చేశానని స్పష్టం చేశారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశమిచ్చిన బీఆర్ఎస్‌కు, నిజామాబాద్ స్థానిక సంస్థల సభ్యులకు కవిత ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ బంధనాల నుంచి విముక్తి పొందానని చెప్పారు.

స్వీయ రాజకీయ అస్థిత్వం కోసం చేరిక

తెలంగాణకు స్వీయ రాజకీయ అస్థిత్వం కోసం తాను బీఆర్ఎస్‌లో చేరినట్టు కవిత తెలిపారు. నిజామాబాద్ ఎంపీగా గెలిచిన తాను అతి తక్కువ కాలంలో నిజామాబాద్ ఉ పెద్దపల్లి రైల్వేలైన్‌ను సాధించానని చెప్పారు. తెలంగాణ రాగానే తనపై కుట్రలు మొదలు పెట్టారనీ, ప్రశ్నించినందుకే తనపై కక్ష కట్టారని వాపోయారు. తానెప్పుడు కాంట్రాక్టర్లు, బడాబాబులతో లేనని తెలిపారు. పేదలు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, అణగారిన వర్గాల పేద ప్రజల మధ్య ఉన్నానని చెప్పారు. బీఆర్ఎస్ పదేండ్ల హయాంలో రాష్ట్రానికి, ప్రజలకు చేసిందేమీ లేదని కవిత ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడాన్ని, దాని పేరును బీఆర్ఎస్‌గా మార్చడాన్ని, ధర్నా చౌక్ ఎత్తివేతను తాను పార్టీలో అంతర్గతంగా వ్యతిరేకించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన హామీల కోసం బీజేపీపై పోరాడిన సమయంలో తనను ఆ పార్టీ వేధిస్తే అండగా నిలబడలేదని చెప్పారు.

అందువల్ల ఆ బీఆర్ఎస్‌లో తాను ఉండటం సమంజసం కాదన్నారు. కేసీఆర్ కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేస్తానంటూ ఉద్యమ సమయంలో చెప్పారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినా.. పదేండ్లలో రద్దు చేయకపోగా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్యను పెంచారని గుర్తుచేశారు. ఉద్యమకారులను విస్మరించారని తప్పుపట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకునేందుకు సహకరించిన వారిని గుర్తించడంలో విఫలమయ్యారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో ద్వంద్వవైఖరి కనిపిస్తున్నదని కవిత విమర్శించారు. కేసీఆర్‌ను కాంగ్రెస్ విమర్శిస్తే మౌనంగా ఉంటున్నారనీ, అదే కేటీఆర్, హరీశ్‌రావులపై విమర్శలు గుప్పిస్తే మాత్రం ఎదురుదాడి చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ చేసిన వైఫల్యాలనే కాంగ్రెస్ కొనసాగిస్తున్నదని ఆమె విమర్శించారు. రాజకీయ పార్టీల్లో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షంచారు.

ఉద్యమకారులకు దక్కని గౌరవం

తెలంగాణ కోసం పోరాడిన లక్షలాది మంది ఉద్యమకారులకు బీఆర్ఎస్‌లో ఇసుమంతైన గౌరవం దక్కలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. మహిళలకు అవకాశాలివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ హయాంలో రూ.14 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టి రూ.12 లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలిపారు.

## సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్




ముడుపు మౌనిష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొని ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ సమాజ హితానికి అంకితభావంతో సేవలందిస్తున్న ముడుపు మౌనిష్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు సిరిచెల్మ సర్పంచ్ కాల రవీందర్,ఉప సర్పంచ్ అబ్దుల్ అజీమ్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,నాయకులు యండి సద్దాం, రాం లక్ష్మణ్, మౌలానా తదితరులు ఉన్నారు

# వాహనాల తనిఖీ

## వాహనదారులు రోడ్డు నియమాలు అతిక్రమించకూడదు ఏ ఎస్ పి రాజేష్ మీనా



వాహనాలను తనిఖీ చేస్తున్న ఏ ఎస్ పి రాజేష్ మీనా



నిర్మల్ జిల్లా బైంసా జనవరి 5 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలోని సేవలాల్ చౌక్ వద్ద వాహనాల తనిఖీ చేయడం జరిగింది ఇందులో ఏఎస్ పి బైంసా రాజేష్ మీనా, ఐపీఎస్ మాట్లాడుతూ వాహనాల తనిఖీలో భాగంగా ఆర్సి లేని వారికి మరియు లైసెన్స్ లేనివారికి జురుమానాలు వేయడం జరిగింది సుమారు 50 వేల రూపాయల జుర్మాలను కట్టించడం జరిగింది. అదేవిధంగా ముగ్గురు త్రాగి వాహనం నడిపిన వారి పైన డిడి కేసు బుక్ చేయడం జరిగింది. అదేవిధంగా ఎవరైతే వాహనాలు సరైన పత్రాలు లేకుండా నడుపుతున్నారో వారి పైన జరిమానాలు కూడా వేయడం జరిగింది ఏఎస్ పి ట్రాఫిక్ సూచనలపై వాహనదారులకు వివరిస్తూ ఎవరు కూడా సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపొద్దు అని ప్రతి వాహనదారుడు కచ్చితంగా లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని మరియు ప్రతి టూ వీలర్ వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అదేవిధంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడప కూడదని సూచించడం జరిగింది ఈ ట్రాఫిక్ రూల్స్ కి అతిక్రమించిన వారిపైన కచ్చితంగా బైంసా పోలీస్ వారు చట్టరీత్యా చర్య తీసుకుంటామని తెలిపారు ఎస్సై రవీందర్ అశోక్, ప్రదీప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మంత్రి వివేక్ వెంకటస్వామితో భేటి

## నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రితో చర్చించిన మాజీ మంత్రితోఎమ్మెల్యే, ముధోల్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోస్లె నారాయణ రావు పాటిల్.......

నిర్మల్ జిల్లా ముధోల్ జనవరి 5 అమృత్ తెలంగాణ హైదరాబాదులో మాజీ ఎమ్మెల్యే ముధోల్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోస్లె నారాయణ రావు పాటిల్ తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు వివేక్ వెంకట్ స్వామి,ని హైదరాబాద్ లో భేటీ అవ్వడం జరిగింది. ముధోల్ నియోజకవర్గం లో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయగలని తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉ పాధి కల్పన మంత్రి జి వివేక్ వెంకట స్వామి,ని ముధోల్ తాలూకా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భోస్లె నారాయణ రావు పాటిల్ మంత్రికి ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. ముధోల్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు సీస్ఆర్ ఌ డిఎంఎఫ్టీ నిధులు మంజూరు చేయమని కోరుతూ కోరడం జరిగింది అన్ని అంశాలను పరిశీలించి ప్రతిపాదనలను వెంటనే మంజూరు చేస్తానని మంత్రి సానూకూలంగా స్పందించడం జరిగింది.



మంత్రి వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి ముధోల్ నియోజకవర్గం అభివృద్ధిపై వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ముధోల్ నియోజకవర్గం ఇంచార్జ్ నారాయణరావు పటేల్

# భైంసా ఏరియా అసువత్రి లో పరికరాలు ఉన్న నిరూపయోగం

## ముధోల్ లో 30 పడకలలిభైంసా ఏరియా అసువత్రి లో పరికరాలు ఉన్న నిరూపయోగం
## ముధోల్ లో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తి చేయండి
## కుభీర్ పి. హెచ్. సి. ని 30 పడకల ఆసుపత్రి గా మార్చండి
## పుష్కరాలు వస్తున్నాయి బాసర మాస్టర్ ప్లాన్ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు
## అసెంబ్లీలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ జనవరి 5 అమృత్ తెలంగాణ అసెంబ్లీలో మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని బైంసా ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలున్న ఇప్పటివరకు వాటిని ఇన్స్టాలేషన్ చేయకపోవడంతో సేవలు అందలేకపోతున్నాయని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్లి అన్నారు. సోమవారం ఆయన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. ముధోల్ నియోజకవర్గానికి పెద్ద ఆసుపత్రి బైంసా ఏరియా ఆసుపత్రి అని, రెండు వెంటిలేటర్లు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఇన్స్టాలేషన్ చేయడం లేదన్నారు. అదేవిధంగా 5 బేబీ కేర్ వార్మర్ మిషన్ లు ఉన్నప్పటికీ వాటిని ఉపయోగంలోకి తేనందున పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మొబైల్ ఎక్సరే మిషన్ ఉన్నప్పటికీ ఇప్పటికీ ఉపయోగంలోకి రాలేదంటే అధికార యంత్రాంగ నిర్లక్ష్యం అర్ధం పడుతుందన్నారు. బ్లడ్ బ్యాంకులో అన్ని పరికరాలు ఉన్నప్పటికీ ఉద్యోగుల భర్తీ లేకపోవడంతో ఉపయోగంలోకి రావడం లేదన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ముధోల్ లో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ ఇప్పటికి పనులు పూర్తి కాలేదని, తక్షణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. అదేవిధంగా బాసర లో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కుబీర్ మండలంలో 20వేల మంది గిరిజనులు ఉన్నారని, అక్కడ ఉన్న పి. హెచ్. సి. ని 30 పడకల ఆసుపత్రి గా మార్చాలని కోరారు. 2007లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని, మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని పలుమార్లు ప్రకటించినప్పటికీ బాసర మాస్టర్ ప్లాన్ పనులు అమలు కావడం లేదని, కోట్లాదిమంది భక్తులు వస్తారని, బాసరఆలయ పునరనిర్మాణపనులు చేపట్టాలని కోరారు. ఇందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సానుకూలంగా స్పందించారు.



ముధోల్ నియోజకవర్గం అభివృద్ధి కొరకై అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

# నిరుపేదలకు ఓదార్పు........

## క్రీ.శే. శ్రీమతి దయాల ప్రశాంతి జన్మదినం సందర్భంగా దుప్పట్ల పంపిణి చేసిన అమ్మానాన్న పౌండేషన్ చైర్మన్ ఎం ఆంజనేయులు .....



చిన్నారికి వెచ్చటి దుప్పట్లను అందజేస్తున్న చైర్మన్

శ్రీ దయాల మురళీధర్ రావు గారు బాసర్ ( బొలారం) గారి శ్రీమతి గారు కీ.శే. శ్రీమతి దాయాల ప్రశాంతి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి ఆర్థిక సహాయంతో ఈరోజు నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలో చుట్టుపక్కల గల మానసిక రోగులకు నిరుపేదలకు యాచకులకు మా అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు యం ఆంజనేయులు దాదాపు 23 మందికి దుప్పట్ల(రగ్గులు) పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ మహోన్నత కార్యక్రమానికి సహాయం అందజేసిన దయాల మురళీధర్ రావు బాసర్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది



నిరుపేదలకు వెచ్చటి చెద్దర్లను అందజేస్తున్న అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్

# టెంబుర్నిలో కమ్యూనిటీ కాంటాక్ట్.....


## సమాజంలో జరుగుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు అవగాహన కల్పించిన ఏ ఎస్ పి సాయి కిరణ్, ఐపీఎస్



కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం లో పాల్గొన్న పలు మండలాల పోలీసు అధికారులు



గ్రామ ప్రజలు




టెంబుర్ని కమ్యూనిటీ కాంటాక్ట్ లో గ్రామస్తుల కు పలు నేరాల పై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పిస్తున్న ఏఎస్ పి సాయికిరణ్,ఐపీఎస్

నిర్మల్, జిల్లా నర్సాపూర్ జి జనవరి 5, నర్సాపూర్ జి మండలంలోని టెంబుర్నీళ్ల ప్రజలతో అనుబంధాన్ని బలపరిచే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలిలో భాగంగా, నిర్మల్ జిల్లా పోలీసులు నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టెంబూరా గ్రామంలోలిలి అవగాహన మరియు తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి శర్మిల, ఆదేశాల మేరకు, నిర్మల్ ఏఎస్పీ సాయికిరణ్, గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ, పోలీస్ శాఖ చేపడుతున్న సేవలు, ప్రజలు అనుసరించాల్సిన భద్రతా చర్యల గురించి వివరించారు. అధికారులు సైబర్ నేరాలులి, డ్రగ్స్ దుర్వినియోగం రోడ్డు రవాణా నియమాలు పాటించాలి అనే అంశాలు డయల్ 100 సేవలు ఉపయోగించడం సీసీ_మెరాలను గ్రామాల్లో ఏర్పాటు చేయడం ద్వారా భద్రతను మెరుగుపరచడంలి వంటి విషయాలను వివరించారు. అధికారులు రోడ్డు రవాణా నియమాల అమలు కోసం వాహన తనిఖీలు నిర్వహించగా, పత్రాలు లేని 73 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ చర్యలు ప్రజల్లో క్రమశిక్షణ, రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించబడ్డాయని పోలీసులు తెలిపారు. పోలీసులు మాట్లాడుతూ, గ్రామస్థులు సైబర్ మోసాలకు లోనవకుండా జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల సహకారంతోనే సమాజంలో నేరాల నివారణ సాధ్యమౌతుందిలి అని వారు అన్నారు. నిర్మల్ పోలీసులు ఈ సందర్భంగా ప్రజలకు నమ్మకం కల్పిస్తూ,"ప్రతి పౌరుడు పోలీస్ భాగస్వామి"అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. భద్రత, నేర నియంత్రణలో ప్రతి గ్రామం, ప్రతి పౌరుడు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కృష్ణ, నర్సాపూర్ జి ఎస్ ఐ గణేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

## మంచి చదువుతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్......






విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్

నిర్మల్ జిల్లా బైంసా జనవరి 5 అమృత్ తెలంగాణ ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహనరావు పాటిల్, ఆధ్వర్యంలో ఎస్ఎస్సి విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేతలి గ్రామ భవిష్యత్తు పిల్లల చేతుల్లోనే ఉందనే భావనతో,మోహనరావు పాటిల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం లోకేశ్వరం మండలంలో ఉన్న కనకపూర్, పంచాగుడి, గాడిచందా,పిప్రి,(లోకేశ్వరం( కేజీబీవీ), (లోకేశ్వరం ), రాజురా, మన్మధ్ గ్రామాలలో ఉన్న జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల లలో విద్యార్థులకు పుస్తక పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువు పై ఆసక్తిపెంచడం,విద్యలోప్రోత్సాహం కల్పిచడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలి అని పిల్లల చదువే మా బలము ఉవిద్యే వారి నిజమైన ఆస్తి అని ప్రజా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడడశీ జరిగింది. అదే విధంగాఈ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులకు,గ్రామ పెద్దలకు,మరియు ట్రస్ట్ సభ్యులందరికీహృదయపూర్వక ధన్యవాదములు తెలియచేయడం జరిగింది

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి మృతి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జనవరి 5 అమృత్ తెలంగాణ సోన్ గ్రామానికి చెందిన మహమ్మద్ సల్మాన్, వృత్తి మేస్త్రి అనునతడు నిన్న మధ్యాహ్నం సోన్ నుండి పని నిమిత్తం బైంసాకు తన యొక్క మోటార్ సైకిల్ పై వెళ్ళినాడు తిరిగి రాత్రి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో తరాటి ఎక్స్ రోడ్ దగ్గరికి వచ్చేసరికి తనకి ఎదురుగా నిర్మల్ వైపు సోన్ గ్రామానికి చెందిన మహమ్మద్ సల్మాన్ వయసు 37 సంవత్సరాలు వృత్తి మేస్త్రి అనునతడు నిన్న మధ్యాహ్నం సోన్ నుండి పని నిమిత్తం బైంసాకు తన యొక్క మోటార్ సైకిల్ పై వెళ్ళినాడు తిరిగి రాత్రి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో తరాటి ఎక్స్ రోడ్ దగ్గరికి వచ్చేసరికి తనకి ఎదురుగా అనగా నిర్మల్ వైపు నుండి బైంసా వైపు వెళ్తున్న లోకేశ్వరం కి చెందిన మోడం రాజు అనునతడు తన బైకును అతివేగంగా ఆజాగ్రత్తగా నడుపుతూ సల్మాన్ యొక్క మోటార్ సైకిల్ ను ఢీకొట్టగా సల్మాన్ కింద పడగా తన యొక్క కుడికాలు విరిగినది మరియు బలమైన రక్తప్ గాయాలు కావడంతో వెంటనే చికిత్స గురించి 108 అంబులెన్స్ లో బైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు

మరియు అక్కడి నుండి మెరుగైన చికిత్స గురించి నిజాంబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున ఒకటిన్నర గంటలకు చికిత్స పొందుతూ సల్మాన్ మరణించినాడని తన అన్న మహమ్మద్ అబుద్ పోలీస్ స్టేషన్ నర్సాపూర్ జి యందు తగు చర్య గురించి దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ గణేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.నుండి బైంసా వైపు వెళు_న్న లోకేశ్వరం కి చెందిన మోడం రాజు అనునతడు తన బైకును అతివేగంగా ఆజాగ్రత్తగా నడుపుతూ సల్మాన్ యొక్క మోటార్ సైకిల్ ను ఢీకొట్టగా సల్మాన్ కింద పడగా తన యొక్క కుడికాలు విరిగినది మరియు బలమైన రక్తప్ గాయాలు కావడంతో వెంటనే చికిత్స గురించి 108 అంబులెన్స్ లో బైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు మరియు అక్కడి నుండి మెరుగైన చికిత్స గురించి నిజాంబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున ఒకటిన్నర గంటలకు చికిత్స పొందుతూ సల్మాన్ మరణించినాడని తన అన్న మహమ్మద్ అబుద్ పోలీస్ స్టేషన్ నర్సాపూర్ జి యందు తగు చర్య గురించి దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ గణేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

# డిసిసి బి బ్యాంకులు సందర్శించిన జిల్లా కలెక్టర్





డి సి సి బి బ్యాంక్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ పట్టణంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ (ఐజజదీ)ను జిల్లా కలెక్టర్, డిసిసిబి ప్రత్యేక అధికారి రాజర్షి షా సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకులో అందిస్తున్న సేవలు, సిబ్బంది పనితీరు, ఖాతాదారులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఇతర పరిపాలన సంబంధిత అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. బ్యాంకు సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో డిసిసిబి సీఈఓ సూర్యప్రకాష్, డీజీఎంలు వెంకటస్వామి, భీమేందర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆత్మరామ్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలలో జిల్లా గాయకులు సత్తా చాటాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

## జాతీయ స్థాయి యువజన ఉత్సవాల పోటీలకు ఎంపికైన వారిని అభిందించిన జిల్లా కలెక్టర్.



ప్రతిభ సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా జనవరి 5 అమృత్ తెలంగాణ రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల పోటీల్లో ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లాకు చెందిన విద్యార్థులను కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం అభినందించారు. యువజన ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పాటల పోటీలలో విద్యార్థులు, ఏ. మంజుల, ఎస్. కావ్య, టి. శ్రుతి,_. అనుష్క, టి. సాత్విక, సాయి కృప, బి. గంగామణి, ఆర్. శ్రీనిధి, పి. శివప్రసాద్, ఎస్. బ్రహ్మయ్య ల బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచింది. వీరు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని కలెక్టర్ అభినందించారు. ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పాటల పోటీలలో సత్తా చాటి, జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షంచారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

# కాలమేఘం-కవిత సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా.







పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి నిత్యా జీవనశైలిలో వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనమే పునాది అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం పట్టణంలోని బంగారుగూడ ఆదర్శ పాఠశాలలో జరిగిన ‹కాలమేఘం› కవిత సంపుటి పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యక్తిత్వ వికాసానికి వుస్తక పఠనకు పునాది అని, ప్రతి ఒక్కరు పుస్తక పఠనాన్ని అలవరచుకోవాలని అన్నారు. విద్యార్థులు పరిజ్ఞానాన్ని అందించే పుస్తకాలతో పాటు ప్రముఖుల చరిత్రలను చదవాలన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి అన్ని పాఠశాలల్లో గ్రంధాలయాలు, రిడింగ్ రూంల ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రంథలయాలకు వెళ్ళి చదువుకునే సంస్కృతిని అలవర్చుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ప్రతి విద్యార్థి లక్ష్యన్ని నిర్దేశించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ క్రార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, గ్రంథలయ సంస్థ చైర్మెన్ ఏం.నర్సయ్య, మాజీ డైరీ చైర్మెన్ లోక భూమారెడ్డి, పలువురు రచయితలు నారాయణ, సంతోష్, బాలన్న, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, పుస్తక రచయిత చిందం ఆశన్న, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగోబా జాతరకు పటిష్ట ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా





నాగోబా ఆలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని చారిత్రక నాగోబా దేవాలయంలో ఈ నెల 18 నుంచి 25 వరకు నిర్వహించనున్న నాగోబా జాతరకు పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు. సోమవారం నాగోబా దేవాలయాన్ని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ లు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగోబా జాతర, దర్బార్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ నెల 18 నుంచి 25 వరకు నాగోబా జాతర నిర్వహించనున్న నేపథ్యంలో, నాగోబా ఆలయంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ లకు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసి అధికారికంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు నాగోబా జాతరకు తరలివస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. గతంలో మంజూరైన తాత్కాలిక, శాశ్వత నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైనట్లు చెప్పారు. జాతర ప్రారంభానికి ముందే అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నాగోబా జాతరలో శాశ్వతంగా ఏర్పాటు చేసే మౌలిక సదుపాయాల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు. తాత్కాలికంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు, అలాగే శాశ్వత నిర్మాణ పనుల కోసం విడుదలైన నిధులను సకాలంలో, లక్ష్యలకు అనుగుణంగా వినియోగించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. నాగోబా జాతర ఏర్పాట్లు, భక్తుల మౌలిక సదుపాయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షణ కొనసాగుతోందని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, విశ్రాంతి కేంద్రాలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జాతర ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఐటిడిఏ, పోలీస్, వైద్యారోగ్య శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ మాట్లాడుతూ, గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన నాగోబా జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 18న మహాపూజ, 22న దర్బార్ నిర్వహణ నేపథ్యంలో జాతర ప్రాంగణం, దర్బార్ హాల్, గోవాడ్, కోనేరు ప్రాంతాలను కలెక్టర్, పీఓ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్ రావు, సభ్యులు దేవురావు, వెంకట్ రావు, తుకారాం, సర్పంచ్ మెస్రం శేకు, పూజారి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలి.జిల్లా కలెక్టర్ రాజర్షి షా






ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ మరియు జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలుఉ2026లో భాగంగా సోమవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ కూడలిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి కలెక్టర్ హీలియం బెలూన్‌ను గాలిలోకి ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రమాదరహిత ప్రయాణాలు అందించాలనే లక్ష్యంతో రహదారి భద్రతపై వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు భద్రత అనేది ఒక్క ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు అప్పగించకూడదని, ఇది చట్టరీత్యా నేరమే కాకుండా ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని అన్నారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే హాట్‌స్పాట్‌లను గుర్తించి అక్కడ స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనదారుల భద్రత కోసమే నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలపై ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, అధికారులు ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, సీఐ సునీల్, ఇన్‌స్పెక్టర్లు హరీంద్ర కుమార్, ప్రదీప్, రవాణా, పోలీస్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుబీర్ గ్రామ వృద్ధునికి చేయుతనందించిన SJWHRC తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి




వివరాలు సబ్ కలెక్టర్ ఫైజాన్ గారికి తెలియ చేస్తున్న SJWHRC రాష్ట ప్రతినిధి డాక్టర్ సాప పండరి

నిర్మల్ జిల్లా జనవరి 5 అమృత తెలంగాణ నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు ప్రజావాణి లో భాగంగా పెంబి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనుక భాగాన 4ది58 ఇంటి నెంబర్ తో 2014ది2015 నుండి 2022ది2023 వరకు గుగ్లవత్ సంగ్యనక్ పేరుపై ఉండగా 2020 నుండి అనారోగాల కారణాల రీత్యా కుబీర్ గ్రామంలో కుమారుడి వద్ద నివాసము వుంటున్నాడు.తాను కానీ తన వారు కానీ ఎటువంటి ఆయవిక్రయాలు జరపలేదని, మాకు తెలియకుండానే 2023ది2024 నుండి గ్రామానికి చెందిన మేకల మల్లయ్య అనే వ్యక్తిపై తన ఇంటి స్థలాన్ని మార్చినట్టు సబ్ కలెక్టర్ ఫైజాన్ గారికి వినతి పత్రం అందజేయగా,తక్షణమే స్పందించిన సబ్ కలెక్టర్ ఫైజాన్ DPO శ్రీనివాస్ గారికి ఇట్టి విషయంలో త్వరగా చర్యలు తీసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించగా,తప్పకుండా త్వరలోనే వృద్ధుడు గుగ్లవత్ సాంగ్య నాయక్ కు న్యాయం చేస్తామని DPO హామీ ఇచ్చారు

# కలెక్టర్ సారూ కనికరించండి

భువనగిరి అమృత్ తెలంగాణ: కూటికి దూరమై, కాటికి దగ్గరౌతున్న పండుటాకులైన వయోవృద్ధులకు న్యాయం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావును సీనియర్ సిటిజన్స్ చేతులెత్తి వేడుకుంటున్నారు. సోమవారం రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన మల్లెబోయిన మీనమ్మ, నడవలేని స్థితిలో కలెక్టరేట్ కు వచ్చి కలెక్టర్ సార్ ను న్యాయం చేయాలని వేడుకుంది. మీనమ్మ కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. అందరినీ పెంచి పెద్ద చేసింది. తన భర్త మల్లెబోయిన లచ్చయ్య మరణం తరువాత కష్టాలు ప్రారంభం అయ్యాయి. తాను, తన భర్త కష్టపడి సంపాదించిన భూమిని సర్వే నంబర్ 331 లోని భూమిని తన కుమారులిద్దరూ సమంగా పంచుకొని, వారి భార్యల పేర్ల మీదకు మార్చుకున్నారు. మీనమ్మ తల్లిదండ్రులు పసుపు కుంకుమ కింద ఇచ్చిన భూమి సర్వ నెంబర్ 251 లోని భూమిని, తనకు బ్యాంక్ లోన్ ఇప్పిస్తామని చెప్పి సంతకం చేయించుకొని వేరే వారికి అమ్ముకున్నారు. దీంతో భూమిని కోల్పోయిన మీనమ్మ ను నిర్లక్ష్యం చేయడంతో చిన్న కూతురు కత్తుల యాక లక్ష్మ వద్దనే గత కొన్ని సంవత్సరాలుగా ఉంటుంది. ఇటీవల మీనమ్మ ఆరోగ్య పరిస్థితి బాగ లేకపోవడంతో పెద్ద మనుషులు కొడుకులను పిలిపించి అడగ్గా, మా అమ్మతో సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో మీనమ్మ గత నెల ఆరున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ను కలువగా చౌటుప్పల్ ఆర్డీవో దగ్గరకు పంపించాడని మీనమ్మ చెబుతుంది.

# కోరుట్లలో మున్సిపల్ ఎన్నికల సందడి 15వ వార్డులో వీడియో ప్రచారంతో ఆకట్టుకుంటున్న నజ్జు



కోరుట్ల అమృత్ తెలంగాణ జనవరి 05: కోరుట్ల పట్టణంలో మున్సిపల్ ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ రాజకీయ పార్టీల్లో కదలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న నజ్జు వినూత్న ప్రచార పద్ధతులతో ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. సాంప్రదాయ ప్రచార విధానాలకు భిన్నంగా వీడియోల ద్వారా తన ఆలోచనలు, అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించేందుకు నజ్జు ప్రయత్నిస్తున్నారు. వార్డులోని అభివృద్ధి,తాగునీరు,రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఆయన వీడియోలలో పేర్కొంటున్నారు. సోషల్ మీడియా వేదికగా సాగుతున్న ఈ ప్రచారం యువతతో పాటు అన్ని వర్గాల ఓటర్లను ఆకట్టుకుంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇలాంటి కొత్త తరహా ప్రచారాలు రాజకీయ వాతావరణాన్ని మరింత ఉత్కంఠగా మారుస్తున్నాయి. 15వ వార్డులో నజ్జు చేపట్టిన ఈ వినూత్న ప్రచారం రానున్న ఎన్నికలపై ఎంత ప్రభావం చూపుతుందో చూడాల్సి ఉంద

# గ్రామ సమస్యలపై చర్చ



యాదగిరిగుట్ట.అమృత్ తెలంగాణ: గ్రామంలో త్రాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు గ్రామ సమస్యలపై పాలకవర్గంలో చర్చించామని ఉప సర్పంచ్ బండి అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం మైలార్ గూడెం గ్రామపంచాయతీ మొదటి సమావేశాన్ని సర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందఅబశ్రీశ్రీర్భంగా బండి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలోని ను ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.

# అమ్మక పేట రైల్వే గేటు వద్ద ప్లై ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటుకు ప్రజావాణిలో ప్రజల తరపున ఫిర్యాదు

**సానుకూలంగా స్పందించిన జగిత్యాల జిల్లా కలెక్టర్**
**జిల్లా కలెక్టర్ ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్**
**ఇంజనీర్ లకు వినతి పత్రం అందజేసిన వంశీకృష్ణ పిట్టల**
**రైల్వే మంత్రి అశ్విన్ , ఎంపీ.ధర్మపురి**
**అరవింద్ రైల్వే డివిజన్ అధికారులకు పోస్టల్ ద్వారా వినతిపత్రం**






ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ జనవరి:5 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం అమ్మక పేట గ్రామ శివారులోని రైల్వే గేట్ వద్ద ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, సంయుక్త వినతి పత్రాలు అందజేసిన వంశీకృష్ణ పిట్టల ,ఈ గేటు వద్ద ప్లై ఓవర్ బ్రిడ్జి లేకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు ముఖ్యంగా అంబులెన్స్ బస్సు రాకపోకలకు వాహనాదారులకు చాలా ఇబ్బందికరంగా మారింది ఆ గేటు వేసినప్పుడు దాదాపు 30 నుండి 40 నిమిషాల వరకు ట్రాఫిక్ నిలిచిపోయి రవాణాకు చాలా కష్టంగా మారింది ఎమర్జెన్సీ వారికి ఎటువంటి సదుపాయం లేకపోవడం వల్ల ప్రాణాపాయ పరిస్థితిలు కూడా తలెత్తే అవకాశాలు ఉన్నాయి రోడ్డు విస్తరణ లేకపోవడం వల్ల ఏదైనా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలకు గురి అవుతున్నారు. రైల్వే గేట్ సమీపంలో అండర్పాస్ వంతెన మార్గం సరిగా లేకపోవడం వల్ల బ్లాక్ స్పాట్గా మారి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుచున్నవి సుమారు 20 గ్రామల ప్రజలకు, స్కూల్ పిల్లలు ,ఉద్యోగస్తులు, రోగులకు సామాన్యంగా రోజు వెళ్లే ప్రజలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. ఈ సమస్య చాలా కాలం నుండి తీవ్రంగా ఉండటంవల్ల ప్రజల తరఫున సంయుక్త ఫిర్యాదు చేస్తున్నమని రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ,రైల్వే డివిజన్ సంబంధిత అధికారులు నిజాంబాద్ పార్లమెంటు సభ్యులు అరవింద్ ధర్మపురి ,వీరికి సంయుక్త వినతి పత్రాలు పోస్టల్ ద్వారా ప్రజల తరఫున పంపడం జరిగినది. తక్షణమే సంబంధించిన శాఖతో సమన్వయం చేసి ఇట్టి సమస్యను పరిష్కరించాలని వంశీకృష్ణ కోరారు ఇట్టి కార్యక్రమంలో వంశీకృష్ణతోపాటు గూడ రాజశేఖర్ ఓర్రె మహేందర్ ప్రజలు పాల్గొన్నారు

# సెంట్రింగ్ లేబర్ సంఘం అధ్యక్షుడిగా గద్దల బాలరాజ్.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 05 మెట్ పల్లి పట్టణంలో గల సెంట్రల్ లేబర్ సంఘం వారు ప్రతి సంవత్సరం జనవరిలో అధ్యక్షలను కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది అందులో భాగంగా ఈరోజు మెట్ పల్లి పట్టణంలో సెంట్రింగ్ లేబర్ సంఘం వారు మీటింగ్ ఏర్పాటు చేసి అధ్యక్షలను కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గద్దల బాలరాజు గౌరవ అధ్యక్షులుగా సోమిడి రాజ్ కుమార్ .ఉపాధ్యక్షులుగా దోనకొండ లక్ష్మణ్ .కోశాధికారిగా బేదగం శేఖర్. రైటర్గా సోమిడి ప్రదీప్. కార్యవర్గ సభ్యులుగా పొట్ట రాజమోహన్ .పొట్ట రాజేందర్. షేక్ షకీల్, అలీ . సోమిడి ప్రసాద్. సోమిడి శేఖర్ .ఎర్రవెల్లి రవి. మద్దెల నితిన్.జంగంవిజయ్,ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని

సంఘ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ తెలంగాణ కీలక కమిటీ లో మెట్ పల్లి కి చోటు.

## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మంగలపెల్లి మారుతీ నియామకం.

మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 05: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ తెలంగాణ 3,4,5, రోజులలో జరిగిన 44వ రాష్ట్ర మహాసభలలో మెటపెల్లి కి చెందిన మంగళ పెల్లి మారుతీ ని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావుల కృష్ణ నియమించారు. మారుతీ గతంలో మెటపెల్లి నగర కార్యదర్శి జగిత్యాల జిల్లా హాస్టల్స్ కన్వీనర్ గా అనేక విద్యారంగా సమస్యల పైన ఉద్యమలు చేసాడు, ఈ సందర్భంగా మారుతీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు, మారుతీ మాట్లాడుతూ తనపైన నమ్మకం తో తనని నియమించిన పెద్దలకు ధన్యవాదములు తెలిపారు. అదే విదంగా విద్యార్థులందరిని జాతీయ భావం వైపు నడిపిస్తానని విద్యారంగా సమస్యలతో పాటుగా స్థానిక సమస్యలపైన పోరాటం చేస్తానని తాను అన్నారు.



# అందాల రాశి ఇన్ని ఆఫర్లు వద్దనుకుందా..?




ఢిల్లీ భామ రాశి ఖన్నా కెరీర్ మొదలు పెట్టింది హిందీ సినిమాలతోనే అయినా ఆమెని ఆదరించింది మాత్రం సౌత్ ఆడియన్స్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ఆమెను హీరోయిన్ గా గుర్తింపు ఇచ్చారు. మనం సినిమాలో ఏదో ఒక చిన్న పాత్ర చేసిన ఆమెను అవసరాల శ్రీనివాస్ ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్ గా చేశాడు. అంతకుముందే మద్రాస్ కేఫ్ సినిమాలో నటించింది రాశి ఖన్నా. కెరీర్ లో ఏ సినిమా సక్సెస్ అవుతుందో ఏ సినిమా ఫెయిల్ అవుతుందో చెప్పడం కష్టం.అయితే ముందు జడ్జ్ చేసి కొన్ని సినిమాల్లో తన పాత్ర నచ్చక చేయనని చెప్పేసిందట రాశి ఖన్నా. విచిత్రం ఏంటంటే అందులో చాలా సినిమాలు హిట్ అయినవి ఉండటమే.. రాశి ఖన్నా వదిలేసిన సినిమాలు కొన్ని హిట్ గా నిలిచాయి. అందులో మారుతి డైరెక్షన్ లో వచ్చిన మహానుభావుడు. శర్వానంద్ హీరోగా చేసిన ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర నచ్చక సినిమా చేయనందట ఆ ఛాన్స్ మెహ్రీన్ కి వెళ్లింది. ఆమె ఖాతాలో ఒక మంచి హిట్ నిలిచింది. ఇదే కాదు %ఖీ%2 సినిమాలో హనీ పాత్రకి కూడా ముందు రాశి ఖన్నానే అనుకున్నాడట డైరెక్టర్ అనీల్ రావిపుడి. కానీ రాశికి ఆ క్యారెక్టర్ కూడా నచ్చలేదట. అలా అమ్మడు ఆ ఛాన్స్ కూడా వదులుకుంది. రాశి ఖన్నా మిస్ చేసుకున్న సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి గీతా గోవిందం. విజయ్ దేవరకొండ రష్మిక జంటగా నటించిన ఆ సినిమా 100 కోట్లని కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రష్మికకు ముందు రాశికి ఆఫర్ వచ్చిందట. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల గీతా గోవిందం మిస్ చేసుకుందట. అలా రష్మికకు ఓ సూపర్ హిట్ దొరికేసింది. బెల్లంకొండ శ్రీనివాస్ రాక్షసుడు సినిమాలో కూడా అనుపమకు ముందు ఆఫర్ రాశికే రాగా ఆమె ఏవో కారణాల వల్ల కాదన్నదని తెలుస్తుంది. మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ నటించిన పాత్రకు రాశి ఖన్నాని అడిగారట. కానీ ఆ పాత్ర రాశి ఖన్నా చేయనని చెప్పిందట. తమిళంలో శింబు హీరోగా చేసిన మానాడులో హీరోయిన్ గా కూడా ఆమె ఛాన్స్ మిస్ చేసుకుంది.

# అందరూ నా పనైపోయిందనుకున్నారు: సేతుపతి



విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ సేతుపతి మహారాజా సినిమాకు ముందు హీరోగా చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొడుతూనే వచ్చాయి. విడుదల1, విడుదల2కు పేరైతే వచ్చింది కానీ కమర్షియల్ గా మాత్రం ఆ రెండు సినిమాలు పెద్దగా సక్సెస్ అవలేదు. కానీ సేతుపతి విలన్ గా చేసిన సినిమాలు మాత్రం మంచి ఆదరణ పొందాయి. విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. అలాంటి టైమ్ లో సేతుపతి కెరీర్ లో 50వ సినిమాగా వచ్చిన మహారాజా సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సేతుపతి కెరీర్ లోనే మహారాజా మైల్ స్టోన్ మూవీ అయిపోయింది. కెరీర్ ముగిసిందనే టైమ్ కు మహారాజా సినిమా తనను మళ్లీ నిలబెట్టిందని రీసెంట్ గా సేతుపతి ఓ వేడుకలో తెలిపారు. స్టార్ బోల్డ్ ట్రీట్ ఓ అవార్డు ఫంక్షన్ లో మహారాజా మూవీకి బెస్ట్ యాక్టర్ అవార్డు రాగా, అవార్డు తీసుకున్న తర్వాత సేతుపతి ఈ మూవీ గురించి మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. 2-3 ఏళ్లుగా తన నుంచి వచ్చిన సినిమాలేవీ బాగా ఆడలేదని, సరైన టైమ్ లో వచ్చిన మహారాజా తనను నిజంగానే మహారాజాను చేసిందని, ఈ మూవీకి ఇన్ని ప్రశంసలొస్తాయని ఊహించలేదని, చైనాలో ఎక్కువ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా మహారాజా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాలో ఎలాంటి సాంగ్స్, అనవసరమైన ఫైట్స్ లేకుండా కేవలం కథతోనే మహారాజా సినిమాను నడిపించాడు డైరెక్టర్ నిథిలన్. కథతో పాటూ సేతుపతి తన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో సినిమాను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లాడు. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా మహారాజా సినిమాకు మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇదిలా ఉంటే విజయ్ సేతుపతి మహారాజా తర్వాత కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. వచ్చిన కథలన్నీ ఒప్పుకోకుండా, బాగా నచ్చిన కథల్ని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నారు. కథ బాగుండి తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్నే ఎంచుకుని వాటిని మాత్రమే చేయాలని సేతుపతి నిర్ణయించుకున్నారట. ఇక మీదట రెగ్యులర్ గా ఉండే విలన్ పాత్రలకు కూడా సేతుపతి నో చెప్తాడని అంటున్నారు.

# శ్రీలీల మళ్లీ పుంజుకుంటుందిగా..!



కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. స్టార్ బోల్డ్ ట్రీట్ ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది.




# ఇస్మార్ట్ బ్యూటీ.. ఇచ్చి పడేస్తుంది..!



గ్లామర్ ఫీల్డ్ లో గెలవాలంటే వారికి తోచినట్టు కాదు ప్రేక్షకులకు నచ్చినట్టు ఉండాల్సి ఉంటుంది. ఎప్పుడూ కేవలం నటనతోనే ఆదరిస్తానంటే ఒప్పుకోరు హీరోయిన్ అన్నాక గ్లామర్ యాంగిల్ కూడా చూపించాల్సిందే. ఇప్పుడొస్తున్న భామల్లో అలా ఫిక్స్ అయి వచ్చే వారే ఎక్కువమంది ఉన్నారు. వారిలో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఒకరు. సుధీర్ బాబు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నభా మొదటి సినిమాతోనే తనలో నటిని పరిచయం చేసి మెప్పించింది. ఇక పూరీ చేతిలో పడ్డాక అమ్మడి ఫేట్ మారిపోయింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఊర మాస్ పాత్రలో నభా నటేష్ అదరగొట్టేసింది. ఆ సినిమాతో నభాకి రావాల్సిన క్రేజ్ వచ్చేసింది. అయితే అలా వచ్చిన ఆ పాపులారిటీని అమ్మడు సరిగా వాడుకోలేకపోయింది. యువ హీరోలతో సినిమాలైతే చేస్తుంది కానీ కథల సెలక్షన్స్ కుదరక అమ్మడు కెరీర్ లో డీలా పడ్డది. నితిన్ మాస్ట్రో తర్వాత చేతిలో సినిమాలేవి లేకపోయినా సోషల్ మీడియాలో రకరకాల ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది నభా నటేష్. క్రిస్ మస్ సందర్భంగా నభా నటేష్ మరోసారి తన లేటెస్ట్ ఫోటో షూట్ తో రెచ్చిపోయింది. తొడల అందాలు కనిపించేలా అమ్మడు చేస్తున్న ఈ గ్లామర్ షో సోషల్ మీడియాలో అమ్మడి మైలేజ్ కి మంచి హైప్ ఇస్తున్నాయని చెప్పొచ్చు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com